# అర్థంకాని విషయం

అగ్నిహోత్రుడు తమ ఆఫీసరుగా వస్తున్నాడనటంతోటే, గుమాస్తాలంతా హడలిపోయారు. "అరి నీ! ఇక్కడ తగలబడ్డాడే!" అనుకున్నారు. కాని, సర్వేశ్వర్రావుమాత్రం అగ్నిహోత్రుడు వస్తున్నందుకు ఏమీ భయపడకపోగా, చాలామామూలుగా వున్నాడు. పుండరీకాక్షుడు వెళ్ళుతున్నందుకు విచారించనూలేదు. మిగతా గుమాస్తాలుమటుకు, పుండరీకాక్షుడుగారు వెళ్లడం ఏమీ బాగు లేదనుకున్నారు. పుండరీకాక్షుడంటే పెద్ద అభిమానం ఉండికాదు వారు ఇలా అనుకోవడానికి కారణం. పుండరీకాక్షుడని దుయ్యబట్టని రోజులేదు ఇంతవరకు. ఈ సంగతి కావలసివస్తే సర్వేశ్వర్రావును చాటుగా అడిగితే చెప్పగలడు.

పుండరీకాక్షుడు పోతే బాగుండునని వేణుగోపాలరావు రోజుకు లక్షసారులు అనేవాడు. కాని, ఈ రోజున అదే వేణుగోపాలరావు అదే పుండరీకాక్షుడు వెళ్లడం తనకేమీ నచ్చలేదని వీరేశ్వర్రావుతో చెప్పగా విన్నాడని జగన్నాథం సర్వేశ్వర్రావుతో చెప్పాడు. పైగా, జగన్నాథం వెళ్లిపోతూ పోతూ——

"ళ్లకి పుండరీకాక్షుడంటే మాత్రం ఇదేడిసిందేమిటి? అగ్నిహోత్రుడు వస్తున్నాడు గనగ పుండరీకాక్షుడు మంచివాడయ్యాడు. కాదంటావా? పుండరీకాక్షుడి నెంత బాధపెట్టారు? ఆయన ఎవళ్లనయినా ఒకముక్క అన్నాడా? చూసుకో, వీడొస్తున్నాడు... బతేవాట్టలే.. రోజురోజూ సెన్సార్లేట!"

"పోనీలెద్దూ, ఎవరువస్తే .మనకేం? మన డ్యూటీ మనం చేయాలి. అంతేగా. కాగితం వ్రాయడం. సంతకానికి పంపిస్తే అంతతో తీరిపోతుంది. అగ్నిహోత్రుడైతేనేం? యమధర్మరావయితేనేం?" సర్వేశ్వర్రావు నవ్వుతూ అన్నాడు. సర్వేశ్వర్రావు అసలు నవ్వుతాలుమనిషి కాదు. సాధారణంగా నవ్వడు. కాని అగ్నిహోత్రుడంటే నవ్వు వచ్చింది. పేరు! పైగా దానికితగ్గట్టు కోపిష్టి మనిషట. పాపం పుండరీకాక్షుడు దయగల మనిషి. సర్వేశ్వర్రావు కూడా వొప్పుకొన్నాడు.

పుండరీకాక్షుడుకి 'సెండాఫ్' అగ్నిహోత్రుడికి 'వెల్ కమ్' ఒక్కమాటుపెట్టారు అగ్నిహోత్రుడు చాలా బొద్దుగా పొట్టిగా ఉన్నాడు. కళ్లు ఎర్రచారలతో కణకణలాడుతున్నాయి, కళ్లజోడు తీస్తే. మధ్యపాపిడి [illegible] నుదుటె కడ్డంగా ఉండి, పాడవడానికి సమీపిస్తున్న గొర్రె పొట్టేలు జ్ఞాపకానికి వస్తుంది. పుండరీకాక్షుడు తెల్లగా, తాటాకులా ఉంటాడు. కోపం ఎరగని, నవ్వుకు అలవాటుపడిన మనిషిలా ఉంటాడు! అగ్నిహోత్రుణ్ణి చూసి గతుక్కుమన్నాడు. పక్కవాడిని చూసి గిల్లాడుకూడా వేణుగోపాలరావు.

ఫలహారాల తతంగం అయ్యాక వేణుగోపాలరావు మాట్లాడాడు. పుండరీకాక్షుడు వెళ్లిపోతున్నందుకు విచారిస్తున్నామన్నాడు. కన్నబిడ్డల్లా గుమాస్తాలని చూసుకున్నారన్నాడు. వారికి మంచి భావికలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నాడు. తమ తప్పులను క్షమించమని ప్రాధేయపడ్డాడు.

ఇక అగ్నిహోత్రుడు గురించి.. అగ్నిహోత్రుణ్ణి ఆకాశవీథుల్లో తిప్పాడు. పుండరీకాక్షుడు వెళ్లిపోతున్నందుకు ఎంతగా విచారిస్తున్నామో అగ్నిహోత్రుడు రాక

## పల్లూరి కృష్ణారావు

వలన అంతగా సంతోషిస్తున్నామన్నాడు. పైగా తమ అదృష్టమన్నాడు. చాలా తెలివైనవారని విన్నానన్నాడు. ఇంకా ఏమేమో, పొగుడుతూ మాట్లాడాడు!

పుండరీకాక్షుడు శలవుతీసుకుంటూ, తన స్థానంలో 'ఒక చక్కటివారు' వస్తున్నందుకు తన బదిలీ వారికంత బాధకలిగించకపోవడం నిజమని గుమాస్తాలతో అన్నాడు. తన 'రిలీవర్' నుద్దేశించి, గుమాస్తాలంతా చాలా సన్నిహితంగా మెలగుతారని, విశ్వసనీయులని, వారి సంపూర్ణ సహాయ సహకారాలు దొరకడం ఎంతోసులభమని చెప్పారు.

అగ్నిహోత్రుడు మాట్లాడుతూ అంతంత ప్రశంసలకు ఆయనకు తగనట్లు, పుండరీకాక్షుడిగారికున్నంత తెలివి తనకు లేనట్లు అన్నారు.

ఆశ్చర్యంకలిగించేది ఏమంటే, 'సబార్డినేట్ల' సహాయ సహకారాలు ఆయనకు అక్కర్లేనట్టే మొహంపెట్టాడు మాట్లాడుతూ. ఆయన అసలు ఆ మాట ఎత్తనే ఎత్తలేదు!

ఈ విషయాన్నే గుమాస్తాలందరికీ బట్ట
బయలుచెస, 'చూశారా వాడి అవ
అన్నట్లు మొహంపెట్టి, "వీడితో ఇలా
రదు" అని అన్నాడు వేణుగోపాలరావు.

అగ్నిహోత్రుడు 'డ్యూటీ'లో చేర
పుండరీకాక్షుడు వెళ్ళిపోవడం జరిగి
అగ్నిహోత్రుడిని దుయ్యబట్టనిరోజు లే
వేణుగోపాలరావు. నరకంగా ఉందన్నా
తను, ఆఫీసుకు రావాలంటే, నల మేకను
వేయవలసివస్తోం దన్నాడు. కాని చిత్ర
అగ్నిహోత్రుడు ఎంతఘటికుడైనా.
సెన్సారివ్వడంగాని, ఒకర్ని పిలిచి చివా
పెట్టడంగాని జరగలేదు. పోతే.....ఆ
చాలా మామూలుగా పోతోంది.

సర్వేశ్వర్రావుకుగాని, జగన్నాథం
గాని, ఆఫీసరు అగ్నిహోత్రుడు గురి
ఏమీబాధల్లేవు చెప్పుకోవడానికి. కాని ఒ
మాత్రం అర్థంచేసుకున్నాడు సర్వేశ
రావు. కాగితాల కదలికలో శ్రద్ధతీసు
టాడు అగ్నిహోత్రుడు!

ఒకనాటి సాయంత్రం ఉన్నట్లుండి,
సరు అగ్నిహోత్రుడు గుమాస్తాలనంద
సమావేశపరచాడు. ఇలాటిది చాలా కొ
గుమాస్తాలందరికీ. ఏదోవిశేషముం
కున్నారు. అందరూ కొట్టుమిట్టాడారు. గ
గూడారు. గుసగుసలాడారు; సాయంత్ర
దాకా, ఒక్క కాగితంముక్క వేణుగోప
రావు బరికితేఒట్టు!

గుమాస్తాల నుద్దేశించి అగ్నిహోత్రుడి
అన్నాడు. "నిజంగా, నాకు సంతోషం
ఉంది ఈవేళ. 'మేనేజిమెంటు'
'ఆఫీసు అసిస్టెంట్'ను శాంక్షన్ చేసింది.
ఒకటో తేదీనుంచి ఒక 'ఆఫీసు అసిస్టెంట్
ఉంటారు మన ఆఫీసుకు."

వేణుగోపాలరావుకు చాలా చికాకు క
గించింది. తనకెలాగూరాదుట ఆ ఉద్యోగ


**F R E E**

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact
MADAN MANJARI PHARMACY
KALBADEVI
Ramwadi BOMBAY-2

# ★ అర్థంకాని విషయం ★

ంచుచేతంటే, తనంటే, అగ్నిహోత్రుడికి
ద్దగౌరవమున్నట్లు తోచదు. "ఈ పోస్టు
శ్వేశ్వర్రావుకు ఖాయం.....ఎందు
తంటే... సర్వేశ్వర్రావు ఆఫీసుతొత్తు!"

సర్వేశ్వర్రావు, ఈ ఉద్యోగం, ఇస్తే
స్తే వీరేశ్వర్రావుకే ఇవ్వాలనుకున్నాడు.
ానికి కారణం అతనే ఆఫీసులోని గుమా
ాల్లో సీనియారిటీ ఉన్నవాడు. పైగా
కర్కు' తుణ్ణంగా తెలుసునని అందరి
ావనకూడా !

వీరేశ్వర్రావు అనుకున్నదేమంటే,
శ్వేశ్వర్రావుకు కనక ఇవ్వకపోతే తనకే.
ఆఫీసరు వచ్చినా, సర్వేశ్వర్రావును
మ్మినంత, అభిమానించినంతగా
ఎరి ఏ ఇతర గుమాస్తానూ చూడడు. కారణం
ఎరూహ్యం!

జగన్నాథం తన మట్టుకు తాను ఎవ్వరి
చ్చేదీ ఇప్పుడప్పుడే నిర్ణయించలేకుండా
న్నాడు. తనకుకూడా వచ్చే అవకాశం
క పోలేదు. సీనియారిటి, లేకపోవచ్చు
ాని, తను 'టెస్టు' లన్నీ ఎప్పుడో పూర్తి
ేసి 'క్వాలిఫయిడ్' అయి కూర్చున్నా
ారయె. ఇక ప్రమోషన్ కోసమే కలలు
ంటున్నాడు కూడా! అయినా, తనకు
స్తుందనే గట్టి నమ్మకం లేకుండా ఉంది.
ానికి కారణం అతను ఊహించలేకపో
ున్నాడు.

మిగతా గుమాస్తాలు ఆ ఉద్యోగం ధాయ
లకు పోనక్కరలేదు. ఆ ఆఫీసుకు ఆధార
స్తంభాలు వీళ్ళే. పైగా వీళ్ళంతా నిన్న
కాక మొన్నే ప్రవేశించిన కొత్త సరకు.
వీళ్ళు అనుకోవడానికి కూడా వీల్లేని పరిస్థి
తులు వాళ్ళవి.

ఇలా గుమాస్తాలంతా తన్నుకుంటున్నారు.
వారిలో అలజడి లేపి, తాపీగా పొగచుట్ట
పీలుస్తూ వాలుకుర్చీలో పవళించాడు ఆఫీ
సరు. విపరీత మనస్తత్వం! పెద్దపులి మన
స్తత్వమంటే ఒక్క మాటు చంపితినదు. గీకి
గీకి, చంపి, చంపి, తింటుంది!

ముగ్గురిలో ఒకరికి తప్పదన్నారు అంతా.
వారు, వీరేశ్వరరావు, సర్వేశ్వరరావు,
జగన్నాథం.

వీరేశ్వర్రావు సీనియారిటిలో, సర్వేశ్వర
రావు ఆఫీసర్లు ప్రాపకంలో, జగన్నాథం
'క్వాలిఫయిడ్' కావడంలో ముగ్గురూ
అనుకోవచ్చు!

సర్వేశ్వరరావు సహజంగా, ఆఫీసరు
ప్రాపకంకోసం ప్రాకులాడే మనిషి కాదు.
తన ముభావం ముక్కుసూటితనం, ఒకర్ని
ఏకారణం లేకుండా మాటలనకపోవడం,
'ఆఫీసరు తొత్తు' క్రింద పరిగణించబడ్డాడు.

ఒకటో తారీఖు వచ్చింది. అందరినోళ్లూ
ఆశ్చర్యంతో తెరవబడ్డాయి. అనుకోనిది జరి
గింది. వేణుగోపాలరావు పరిస్థితి మరి అధ్వా
న్నంగా ఉంది. మేదమీదనుంచి క్రిందపడే

## డ్రైవర్ మాట ?

అది రెండతస్తుల బస్సు.


మత్తుగా త్రాగిఉన్న ఇద్దరు దానిలో ప్రవేశించారు. ఒకడు ఏమైనాసరే పై అంతస్తులోనే కాని కూర్చోననిపట్టుబట్టి అక్కడికి వెళ్ళాడు. తీరా బస్సుకదిలే సరికి పరుగెత్తుకుంటూ మూడు అంగల్లో కిందికి దిగి తన స్నేహితుని దగ్గరికి చేరాడు. ముఖం వివర్ణంగాఉంది. వణికి పోతున్నాడు. ఇదంతాచూచి ఏమిటి సంగతని స్నేహితుడు అడిగాడు.

ఆతడు అన్నాడు:

"నువ్వు ఎప్పుడూ పై అంతస్తుకు వెళ్ళకేం? అక్కడ డ్రైవరు లేడు.

టంతగా ఖంగారుపడ్డాడు. తన కర్రం కాకుండా ఉంది. బరువుతో హృదయం పిడచ కట్టినట్లు బాధపడ్డాడు!

ఆ ఉద్యోగం వేణుగోపాలరావుకు ఇచ్చారు. నిజంగా ఆశ్చర్యం కలిగింది అందరికీ! పెద్దదుమారం లేపింది గుమాస్తాల్లో!

వీరేశ్వరరావుకు అగ్నిహోత్రుడి సైకాలజీ అర్థంకాలేదు. వేణుగోపాలరావు కేముందని ఇచ్చాడు? చూస్తూ చూస్తూ ఎవడైతే తనని దుయ్యబడతాడో వాడికిచ్చాడు ఆ కాస్తా పట్టుకువెళ్లి! కటికవాడినే నమ్ముతుంది ఆవు! నోరున్నవాడిదే రాజ్యం కదా!

జగన్నాథంను పిచ్చాసుపత్రికి పంపించాల్సిందే! సర్వేశ్వరరావు దగ్గరకు పరుగెత్తాడు. సర్వేశ్వరరావుకు ఈవిషయం పట్టనట్లే మసలడం చూసి, జగన్నాథంవనక్కు వచ్చాడు!.

జగన్నాథం వీరేశ్వర్రావుతో చెప్పుకుని కడుపుబ్బ తీర్చుకున్నాడు.

"చూశారా! మనల్ని కాదని...ఆ శవేణుగాడికి...పైగా 'మెరిట్'ట. హు!" ఆవేశపడ్డాడు జగన్నాథం.

"మీకు తెలియదు జగన్నాథంగారూ' మెరిట్' అనటం తనను తాను రక్షించుకోవడంకోసంఆఫీసరువాడిన పదమది. ఇందులో ఏదో నాటకముంది!".

, జగన్నాథంవిస్తుపోయిచూశాడు వీరేశ్వరరావు వైపు. వీరేశ్వరరావు కనుబొమలు ముడిచి "వేణుగోపాలరావు నాటకమాడాడు. మనదగ్గర మనలా, అఫీసరుదగ్గర ఆఫీసరు దగ్గరలా మాట్లాడి ప్రాపకం సంపాదించాడు."

జగన్నాథం ఒప్పుకోలేదు. "వేణుగోపాలరావుని అపార్థం చేసుకున్నారు మీరు. వాడు వట్టి "ఈజీగోయింగ్ మనిషి నాకు తెలుసు" వీరేశ్వర్రావు ఏదో చెప్పబోయి మాట్లాడకూరుకున్నాడు.

వేణుగోపాలరావు పిచ్చెత్తినట్లు తిరిగాడు ఆవేళ. తనకర్థంకాలేదు ఆఫీసరు సైకాలజీ! సరాసరి ఆఫీసరు దగ్గరకు పరిగెత్తాడు కృతజ్ఞత తెలుపుకోడానికి! కాని ఆఫీసరు అగ్నిహోత్రుడు చాల ముభావంగా ఉన్నాడు. వేణుగోపాలరావు 'ఎందుకు వచ్చానా'? అనుకున్నాడు. సంప్రదాయాలు తెలియని మోటుమనిషి అనుకున్నాడు. కాని వేణుగోపాలరావు ఒకటిమాత్రం అనుకున్నాడు, నిజంగా ఆఫీసరు అగ్నిహోత్రుడు తెలివితేటలను తూచగల కొలబద్ద అని.

ఈ ప్రమోషను దుమారం తగ్గడానికి సుమారు ఒకపక్షం పట్టింది. తర్వాత ఆఫీసు మామూలుగా నడుస్తోంది. ఆ నెల అంతమవుతుందనగా, వచ్చిన కాగితాన్ని చూసుకొని 'ఎలక్ట్రిక్ షాక్' తిన్నంత పనయ్యింది. కుర్చీలో కూలబడ్డాడు. "ఎంత మోసం?" అనుకున్నాడు వేణుగోపాలరావు.

వీరేశ్వర్రావు దగ్గరకుపోయి కాగితాన్ని అందించాడు వేణుగోపాలరావు.



మేష్టరు: ఈ లెక్కలో ఒక నయాపైసా తక్కువ వచ్చిందేమిరా?

విద్యార్థి: నిన్న మా అమ్మకి అప్పు ఇచ్చాను సార్!

చిత్రం: కె. లప్పలస్వామి-విజయనగరం

వీరేశ్వర్రావుకూడా నిర్ఘాంతపోయాడు!.

"సబార్డినేట్లను 'సూపర్ వైజ్' చేసేనిపుణత వేణుగోపాలరావుకు లేనందున తన మామూలు ఉద్యోగానికి 'రివర్టు' చేయడమైంది. ఆ స్థానే సర్వేశ్వర్రావును ప్రమోషన్‌తో భర్తీ చేయబడింది.

సర్వేశ్వర్రావు పరుగెత్తుకువచ్చి "ఏమిటిలా జరిగింది?" అన్నాడు అ యకంగా.

"తెలివితేటల్ని బట్టి ఇచ్చాడ అన్నాడు వీరేశ్వర్రావు.

"నా మొహాన్ని బట్టి" అన్నా సర్వేశ్వర్రావు.

"అదే" అన్నాడుపక్క సీటు ఉన్న జగన్నాథం. ఫక్కున నవ్వుకున్నారు అంతా.

అమధ్యాహ్నం 'క్లరికల్ హాల్' వచ్చాడు అగ్నిహోత్రుడు. అం నుంచొన్నారు. వేణుగోపాలరా పక్క నేనుంచొని అందరినీఉద్దేశిం తనకుట్రాన్స్ఫరయిందని చెప్పాడ అందరూ ఒక్కమాటు నిశ్చే లయ్యారు

ఆఫీసరు అగ్నిహోత్రుడు వేణు పాలరావు వంక కోరగా చూశాడు వేణుగోపాలరావు మొహాన్న నె రుచుక్క లేదు. ఆఫీసరుఫక్కున నవ్ తూ తన గదిలోకినడిచాడు. ఆ నవ్ చాలా భయంకరంగా వేణుగోపా రావుకు ఉండడమేకాక, అత హృదయాన్ని బద్దలు చేసింది!

ఆఫీసరువెళ్లిపోయాక, వీరేశ్వర్రా అన్నాడు. "మన ఆఫీసరు గురిం చాలాఅసందర్భంగా విన్నాం. ఆయ కోపిష్ఠిమాత్రం కాదుగానిఉద్దండు ఆవలి స్తేపైగులు లెక్క పెట్టేఘటికుడు. అగ్నిహోత్రుని సైకాలజీతన కర్థమయిన తేలికగా ఫీలై, తన సీటులో కూర్చున్నాడ

వేణుగోపాలరావుకు అర్థంకానివిషయ 'ఆఫీసరు, ఎందుకు తనను చూసి నవ్వినట్లు చప్పగా అడుగులు వేసుకుంటూ, వేడి కా కోసం 'కాంటీన్' కి నడిచాడు.




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్శనుగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వుపు పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోరకాలు మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.